ఏ గ్రామానికి పోయినా రైతులకు కన్నీళ్లే మిగిలాయి





# బలగం TV BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ సోమవారం, 11 మే-2026 | balagamtv100@gmail.com | పేజీలు-8


## విజయ్ తొలి కేబినెట్‌లో.. 9 మంది మంత్రులు వీరే




## ఉచిత విద్యుత్ పై సీఎం విజయ్ తొలి సంతకం



**తమిళనాడు :** ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే జోసెఫ్ విజయ్ ఉచిత విద్యుత్ విద్యుత్ పై తన తొలి సంతకం చేశారు. గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించే ఫైలుపై సంతకం చేశారు. అలాగే మహిళా భద్రత కోసం ప్రత్యేక దళం, డ్రగ్స్ నియంత్రణ ఫైళ్లపై కూడా ఆయన సంతకాలు చేశారు. మహిళా భద్రత కోసం షీ టీం తరహాలో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో టీవీకే పార్టీ ఇచ్చిన ప్రధాన హామీల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. తమిళనాడు నూతన ముఖ్యమంత్రిగా టీవీకే చీఫ్ సి. జోసెఫ్ విజయ్ ప్రమాణ స్వీకారం చేశారు. విజయ్‌తో పాటు మరో తొమ్మిది మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆదివారం 10 గంటలకు చైన్నైలోని నెహ్రూ ఇండోర్ స్టేడియంలో గవర్నర్ అర్లేకర్ వారితో ప్రమాణం చేయించాడు. విజయ్ 'ఎన్నుమ్ నాన్'(విజయ్ అనే నేను)అంటూ తమిళంలో ప్రమాణ స్వీకారం చేశారు. విజయ్‌తో పాటు 9తొమ్మింది మంత్రులుగా ప్రమాణ స్వీకారం ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు విజయ్ కుటుంబ సభ్యులు, వామపక్ష నాయకులు, సినీ ప్రముఖులు, తదితరులు హాజరయ్యారు.

# ఆర్థిక సంక్షోభంలో దేశం!..

## డేంజర్ బెల్స్ మోగించిన ప్రధాని.. ప్రజలకు దేశభక్తి పరీక్ష



**హైదరాబాద్, మే 10:** వికసిత్ భారత్ అంటూ దేశాభివృద్ధిపై నిన్నమొన్నటి దాకా ఊదరగొట్టిన ప్రధానమంత్రి మోదీ ఇప్పుడు ఉన్నపళంగా చేతులెత్తేశారు. దేశం చాలా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నదని, పెను సంకటంలో కూరుకుపోతున్నదని సంకేతాలిచ్చారు. ఇక తన చేతుల్లో ఏమీ లేదని, ఇకపై భారమంతా దేశ ప్రజలపైనే ఉన్నదని తేల్చేశారు. అందుకే ఇప్పుడు దేశభక్తిని కొత్త రూపంలోకి మార్చుతున్నారు. విదేశీ వస్తువుల వినియోగాన్ని తగ్గించడమే నిజమైన దేశభక్తి అంటూ హితోపదేశం చేశారు. దేశ భవిష్యత్తు ముసుగులో ప్రజల స్వతంత్రతపై పరోక్ష ఆంక్షలు విధిస్తున్నారు. ఈ అత్యంత దురదృష్ట ఘటనకు పరేడ్‌గ్రౌండ్ వేదికైంది. ఆదివారం తెలంగాణలో పర్యటించిన ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో బీజేపీ నిర్వహించిన బహిరంగ సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా దేశం ఊహించని, దేశ ప్రజలకు షాక్ ఇచ్చే ప్రసంగం చేశారు. సభలో ఆయన మాటలు వింటే ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలపై ప్రధాని మోదీ చేతులెత్తేసినట్టే కనిపించింది. సమస్యలను పరిష్కరించలేక ప్రజలపైనే భారం మోపే ప్రయత్నం చేశారు. పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధంతో పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఎరువుల కొరత ఏర్పడుతుందని తెలిపారు. ఈ ప్రభావం దేశంపై తీవ్రంగా ఉంటుందని చెప్పారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో ప్రజలంతా సంయమనం పాటించి సహకరించాలని కోరారు. దేశం దిగుమతులపై ఆధారపడుతుండటంతో విదేశీ మారకద్రవ్యం అడుగంటుతున్నదని ఆందోళన వ్యక్తంచేశారుపరిస్థితి ఇలాగే కొనసాగితే దేశంలో సంక్షోభం తప్పదని హెచ్చరికలు జారీ చేశారు. అందుకే విదేశీ మారక ద్రవ్య నిల్వలను కాపాడుకొనేందుకు, పెంచుకునేందుకు దిగుమతులను తగ్గించుకోవాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం ప్రజలు విదేశీ వస్తువుల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. ఇందులో భాగంగానే ప్రజలకు తొమ్మిది పొదుపు సూత్రాలను తెలిపారు. పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించాలని, ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాలని, రైతులు యూరియా వినియోగం తగ్గించాలని, సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లాలని, ప్రజలు సొంత వాహనాలను కాకుండా మెట్రో, బస్సుల వంటి ప్రజా రవాణాను వినియోగించాలని సూచించారు. ఇక ఏడాది పాటు బంగారం కొనుగోలును పూర్తిగా బంద్ చేయాలని, శుభకార్యాలకు కూడా బంగారం కొనుగోలును

మిగతా 3లో..

## పోక్సో నుంచి తప్పించే కుట్ర



- బండి భగీరథ్‌ను కాపాడేందుకు సెక్షన్ 11తో ఎఫ్ఐఆర్
- బాధిత బాలిక తల్లి పోరాటానికి బీఆర్ఎస్ మద్దతు
- కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని బర్తరఫ్ చేయాలి
- మహిళా పోలీస్ ఉన్నతాధికారులతో సిట్ వేయాలి
- ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలి
- మైనర్‌కు, ఆమె కుటుంబానికీ రక్షణ కల్పించాలి
- బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

మిగతా 3లో..

## బండి భగీరథపై చర్యలు తీసుకోవాలని డీజీపీ ఆఫీస్‌ను ముట్టడించిన బీఆర్ఎస్వీ



మిగతా 2లో..

## సంజయ్‌ను బర్తరఫ్ చేయాలి

- భగీరథ్‌ను అరెస్టు చేయాలి
- బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు
- డీజీపీ ఆఫీసు వద్ద ఆందోళన
- పోలీస్‌స్టేషన్‌కు నేతల తరలింపు



**హైదరాబాద్, మే 10:** 'బండి సంజయ్‌ను మంత్రి వర్గం నుంచి బర్త రఫ్ చేయాలి.. మైనర్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌ను తక్షణమే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి' అని బీఆర్ ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌యాదవ్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయం వద్ద ఆదివారం బీఆర్ఎస్వీ ఆధ్వ ర్యంలో ఆందోళన నిర్వహించారు. ప్లకార్డులు చేతబూని బండి సంజయ్ వైఖరిపై నిరసన తెలిపారు. తన కొడుకు చేసిన పనిని బండి సమర్థించడం అన్యాయమని గెలు శ్రీనివాస్‌యాదవ్ ధ్వజమెత్తారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కొడుకు భగీరథ్ ఓ మైనర్‌ను వేధింపులకు గురిచేయడంపై ప్రభుత్వం ఇంతవరకు స్పందించకపోవడం దారుణమని విమర్శించారు. భగీరథ్‌పై కేసు నమోదు చేయకుండా పోలీసులపై బండి సంజయ్ ఒత్తిడి చేయడానికి సీఎం రేవంత్‌రెడ్డి కూడా సహకరించారని ఆరోపిం చారు. భగీరథ్‌ను అరెస్ట్ చేసేవరకు తమ ఆందోళన కొనసాగుతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించడంలో

మిగతా 3లో..

## రేపు బీఆర్ఎస్ కీలక సమావేశం..

- ముఖ్యనేతలకు దిశానిర్దేశం చేయనున్న కేసీఆర్



**హైదరాబాద్, మే 10:** బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అధ్యక్షతన ఈ నెల 12న పార్టీ కీలక సమావేశం జరుగనున్నది. ఈ మేరకు పార్టీ వర్గాలు ఆదివారం వివరాలు వెల్లడించాయి. ఇటీవల హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన సమావేశానికి కొనసాగింపుగా మంగళవారం మధ్యాహ్నం ఏర్పాటుచేసిన ఈ సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ ప్రధాన కార్యదర్శులు, మండలి ప్రతిపక్ష నేతతో పాటు మండలి, శాసనసభా పక్షాల డిప్యూటీ లీడర్లు హాజరుకానున్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, సభ్యత్వ నమోదు, పార్టీ ఇన్‌చార్జుల నియామకం, బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చిం చనున్నారు. ఈ సందర్భంగా పార్టీ ముఖ్య నేతలకు కేసీఆర్ కీలక సూచనలు చేసి బాధ్య తలు అప్పగించనున్నట్టు తెలిసింది. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న తీరుపై దిశానిర్దేశం చేయనున్నారు. భవిష్యత్‌లో చేపట్టాల్సిన పోరాట కార్యక్రమాలు, ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన

మిగతా 3లో..

## ముఖ్యమంత్రిగా విజయ్ ప్రమాణ స్వీకారం..

వేడుకలో త్రిష హాజరు హాట్ టాపిక్



మిగతా 3లో..

## నాతో కలవండి.. సీఎం రేవంత్‌కు మోదీ ఓపెన్ ఆఫర్



- ఇద్దరి బంధం మరోసారి బట్టబయలు
- రేవంత్ జీ మేరే సే హీ జోడో: ప్రధాని మోదీ

**హైదరాబాద్, మే 10:** ముసుగు తొలగిపోయింది. కుమ్మక్కు రాజ కీయం నగ్నంగా బయటపడింది. ఇంతకాలం చీకట్లో షేక్‌హ్యాండ్లు ఇచ్చుకున్న కాంగ్రెస్, బీజేపీ మధ్య ఉన్న ఫెవికాల్ బంధం ఇప్పుడు పట్టపగలే బట్టబయలైంది. అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన పేరుతో హైదరాబాద్‌లో జరిగిన మీటింగ్‌లో 'నాతో వచ్చెయ్' అని బడేభాయ్ మోదీ.. 'మీతో ఉన్నా' అంటూ చోటేభాయ్ రేవంత్ వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. 'మీరు ఎక్కడికి చేరాలనుకుంటున్నారో అక్కడికి చేరలేరు.. అందువల్ల నాతో కలువండి' అని రేవంత్‌కు మోదీ ఓపెన్ ఆఫర్ ఇచ్చారు. తానొక ప్రధానమంత్రిని అని, ఇదొక బహిరంగ సమావేశమన్న స్పృహ కూడా లేకుండా 'నేను రాజకీయాలు మాట్లాడను' అంటూనే..మోదీ పచ్చిగా పట్టపగలు రాజకీయ బేరసారాలకు దిగారు. పదేండ్ల పాలనలో భారత ప్రభుత్వం గుజరాత్‌కు ఎంత ఇచ్చిందో అంత ఇస్తానని ఆశ చూపారు. కేంద్రంలో, రాష్ట్రంలో వేర్వేరు పార్టీలు అధికారంలో ఉంటాయి. వేరే పార్టీలో ఉంటే నిధులు రావు అని నేరుగానే మోదీ చెప్పేశారు. అంటే కేంద్ర నిధుల వరద గుజరాత్‌కే తప్ప తెలంగాణ వైపు రాలేదని స్వయంగా మోదీయే నిర్ధారించారు. ఇటీవలి ఎన్నికల్లో ఇండి కూటమి ఖాతాలో రెండు రాష్ట్రాలు పడి, బీజేపీకి దక్షిణాదిలో నిలువనీడ కూడా లేకుండా

మిగతా 3లో..

# కాంగ్రెస్, బీజేపీ చీకటి ఒప్పందం

## 48గంటలైనా చర్యలెందుకు తీసుకోలేదు?: హరీశ్ ఆగ్రహం



**హైదరాబాద్, మే 10:** రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ చీకటి ఒప్పందం నడుస్తున్నదని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ లీడర్ హరీశ్‌రావు ఆరోపించారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడి పోక్సో కేసు వ్యవహారంపై ఆదివారం ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. ప్రభుత్వ, పోలీసుల వైఫల్యాలను ఎత్తిచూపారు. 'బాధితురాలు న్యాయం కోసం పోలీస్‌స్టేషన్‌కు వెళ్తే కేసు నమోదుకు ఎనిమిది గంటలు ఎందుకు పట్టింది? కేసు నమోదై 48గంటలు దాటినా నిందితుడిపై చర్యలు తీసుకొనేందుకు పోలీసులు ఎందుకు వెనుకాడుతున్నారు? హోం మంత్రిగా వ్యవహరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలి?' అంటూ ప్రశ్నలవర్షం కురిపించారు. కేసు నమోదులో తాత్సారం,

మిగతా 3లో..

## అభివృద్ధి పనులను ప్రారంభించిన మోదీ



**హైదరాబాద్, మే 10:** తెలంగాణలో రూ. 9,500 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులను హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా ప్రధాని నరేంద్రమోదీ ఆదివారం ప్రారంభించి జాతికి అంకితం చేశారు. వాటిలో రూ. 3,180 కోట్లతో చేపట్టే రహదారి పనులు, రూ. 2,360 కోట్లతో జహీరాబాద్‌లో చేపట్టనున్న ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ ఉన్నాయి. రూ. 610 కోట్లతో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ టెర్మినల్, రూ. 1,243 కోట్లతో కాజీపేట-విజయవాడ ట్రిపులింగ్ పనులను, రూ. 1,700 కోట్లతో నిర్మించిన పీఎం మిత్ర మెగా టెక్స్‌టైల్ పార్, రూ. 300 కోట్లతో నిర్మించిన అండర్ రైల్ బైపాస్ లైన్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, తెలంగాణ ప్రభుత్వ రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ, ఇతర సీనియర్ రైల్వే అధికారులు పాల్గొన్నారు.

మిగతా 3లో..

# కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి ముగ్గురు బలి..

### బావిలో పడి తల్లీకూతుళ్లు మృతి



**హైదరాబాద్-మే 10 :** కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ముగ్గురు బలయ్యారు. మిషన్ భగీరథ నీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో బట్టలు ఉతకడానికి బావి వద్దకు వెళ్లిన తల్లీకూతుళ్లు ప్రమాదవశాత్తూ అందులో పడి మరణించారు. సంగారెడ్డి జిల్లాలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం బోర్గి గ్రామానికి చెందిన పరశురామ్, సావిత్రి(30) దంపతులు హైదరాబాద్‌లో ఉంటూ జీవనం సాగిస్తున్నారు. బంధువుల పెండ్లి ఉండటంతో వారం క్రితం సొంత గ్రామానికి కుటుంబంతో వచ్చారు. అయితే గ్రామం లో సరిగ్గా నీటిసరఫరా లేకపోవడంతో బట్టలు ఉతకడానికి సావిత్రి గ్రామ పొలిమేరలో ఉన్న బావి వద్దకు వెళ్లింది. ఆమెతో పాటు ఇద్దరు కూతుళ్లు నిఖిత(10), నందిని (8) వెళ్లారు. అక్కడ బట్టలు ఉతుకుతున్న సమయంలో ప్రమాదవశాత్తూ నందిని మొదట బావిలో జారిపడింది. ఆమెను కాపాడేందుకు ప్రయత్నించి వరుసగా నిఖిత, సావిత్రి కూడా బావిలో పడిపోయారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు వచ్చి బావి నుంచి వారిని వెలికి తీశారు. కానీ అప్పటికే ముగ్గురు మరణించారు. ఈ ఘటనపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా మిషన్ భగీరథ నీళ్లు సక్రమంగా రావడం లేదని అన్నారు. తాగునీటి కోసంనిత్యంబావివద్దకు వెళ్లాల్సి వస్తుందని తెలిపారు.

### బండి భగీరథ్‌పై చర్యలు తీసుకోవాలని

# డీజీపీ ఆఫీస్‌ను ముట్టడించిన బీఆర్ఎస్వీ




**హైదరాబాద్-మే 10 :** మైనర్ బాలికపై అత్యా చారం చేసి పోక్సో కేసులో నిందితుడైన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై చర్యలు తీసుకోవడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును నిరసిస్తూ బీఆర్ఎస్వీ నాయకులు ఆదివారం డీజీపీ ఆఫీస్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ అధ్యక్షు డు గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ బండి భగీరథ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఉల్టా మైనర్ బాలిక కుటుంబ సభ్యులను వేధించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పదవి నుంచి బండి సంజయ్‌ను తక్షణమే బర్తరఫ్ చేయా లని, బాధితురాలికి సరైన న్యాయం చేసి రక్షణ కల్పి ంచాలని కోరారు. బండి సంజయ్ కొడుకును కాపాడే ప్రయత్నం చేస్తున్న రేవంత్ రెడ్డికి కొంచెమైనా సిగ్గుండాలని అన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కొడుకుకు ఒక న్యాయం, సామాన్యులకు ఒక న్యాయమా? అంటూ ప్రశ్నించారు.

## బండి సంజయ్‌ను కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలి

### పద్మా దేవేందర్ రెడ్డి డిమాండ్




**హైదరాబాద్-మే 10 :** హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రసంగాన్ని మొదలు పెట్టక ముందే బండి సంజయ్ ను కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని అసెంబ్లీ మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమా వేశం లో ఆమె మాట్లాడారు. బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో నిందితుడిగా ఉన్నందున మంత్రి వర్గం నుంచి బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలన్నారు. రేవంత్ రెడ్డి హోమ్ మంత్రిగా విఫలమయ్యారని దుయ్యబట్టారు. సామాన్య మహిళ ఆర్తనాదాలను మోదీ,రేవంత్ వినా లని కోరారు. డీలిమిటేషన్ తో కూడిన మహిళా రిజ ర్వేషన్ల బిల్లు విషయంలో పార్లమెంటులో ప్రధాని మోదీ, ప్రతిపక్షాలు అన్యాయం చేశాయని మండి పడ్డారు. మహిళల కోసం ఎంతో చేస్తున్నామని సాను భూతి ప్రదర్శిస్తున్న ప్రధాని మాటలకే పరిమితమని ఆరోపించారు. మహిళలపై నేరాలు పెరుగు తున్న స్పందించరని బండి సంజయ్ కొడుకు పై పోక్సో కేసు విషయంలో రుజువైందని వెల్లడించారు. మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడింది తన కేబినెట్ సహాయ మంత్రి కొడుకని తెలిసినా మోదీ ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. పదమూడు గంటల పాటు మైనర్ బాలిక తనకు జరిగిన అన్యాయంపై ఎఫ్ఐఆర్ నమోదుకు పోలీస్ స్టేషన్‌లో ఎదురు చూసిందంటే రాష్ట్రంలో పోలీసులు సామాన్యుల పట్ల ఎలాంటి వివక్ష ప్రదర్శిస్తున్నారో , పాలక పక్షాలకు కొమ్ము కాస్తున్నారో అర్థం చేసుకోవచ్చని అన్నారు. కేంద్ర, రాష్ట్ర హోం మంత్రులు కలిసి కేసును తొక్కిపెట్టే ప్రయత్నాలు చేయడం 2 కోట్ల మంది తెలంగాణ మహిళలను అవమానపరచడమేనని ఆరో పించారు. ప్రియాంక గాంధి మహి ళనే కదా. సాటి మహిళ పై అత్యాచారం జరిగితే స్పందించారా అం టూ నిలదీశారు. బండి కొడుకును రక్షించాలని, ఎన్ని రకాల ప్రయత్నాలు చేసినా బాధిత మహిళకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాడుతూనే ఉంటుందని స్పష్టం చేశారు.

## తెలంగాణపై ప్రధాని మోదీకి ఏ మాత్రం ప్రేమ లేదు




సుమిత్రానంద్

**హైదరాబాద్-మే 10 :** తెలంగాణపై మోదీకి ఏ మాత్రం ప్రేమ లేదని, అవకాశం వచ్చినప్పుడల్లా రాష్ట్రంపై విరుచుకుప డుతున్నారని టీజీపీఎస్సీ మాజీ సభ్యురాలు సుమి త్రానంద్ విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణలో విభజన హామీలు నెరవేర్చ కుండా కేంద్రం తాత్సరం చేస్తుందని ఆరో పించారు. తెలంగాణకు మంచి జరిగే ఒక్క మాట కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడలేదని పేర్కొన్నారు. ఎన్నో అరాచకాలకు పాల్పడుతున్న రేవంత్ రెడ్డిని కేంద్ర మంత్రి ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు. తెలంగాణలో బీజేపీ సర్కార్ నడుస్తోందని, బండి సంజయ్‌ను రేవంత్‌రెడ్డి కాపాడుతున్నారని పేర్కొన్నారు. జేపీకి, మోదీకి చిత్తశుద్ధి ఉంటే బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలని, పోక్సో కేసులో మంత్రి కుమారుడు బండి భగీరథ్‌నువెంటనే అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించా లని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపు తప్పాయని విమర్శించారు. మైనర్ బాలిక వెనుక బీఆర్ఎస్‌ఉందనిదుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు.

# డివిజన్ స్థాయిలో ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి..

### - కలెక్టర్ గరిమ అగ్రవాల్



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణితోపాటు డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం అందుబాటులో ఉంటుందని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓ కార్యాలయాల్లో ప్రతీ సోమవారం ఆర్డీఓలు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ప్రతీ సోమవారం నిర్వహించే డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# 36 గంటలైనా బండి కుమారుడిపై చర్యలు ఎందుకు తీసుకోలేదు..

### రేవంత్‌ను నిలదీసిన హరీశ్‌రావు





**హైదరాబాద్-మే 10 :** కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు నమోదు చేయడంలో పోలీసుల జాప్యంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయం కోసం బాధితురాలు పోలీస్ స్టేషన్‌కు వెళ్తే.. కేసు నమోదు చేయడానికి 8 గంటల సమయం ఎందుకు పట్టిందని ఆయన ప్రశ్నించారు. బండి సంజయ్ కుమారుడిపై కేసు నమోదై.. 36 గంటలు గడుస్తున్నా నిందితులపై ఇంత వరకు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర హోంమంత్రిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీల మధ్య చీకటి ఒప్పందానికి, కుమ్మక్కు రాజకీయాలకు ఇంతకంటే నిదర్శనం వేరే ఏమైనా ఉంటుందా అని ప్రశ్నించారు. పోలీసులు వెంటనే నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

**డీజీపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత**

బండి సంజయ్ కుమారుడిని అరెస్టు చేయాలని బీఆర్ఎస్వీ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర డీజీపీ కార్యాలయం ముందు ఆదివారం మెరుపు ధర్నా చేశారు. అలాగే కేంద్రమంత్రి బండి సంజయ్‌ను వెంటనే భర్తరఫ్ చేయాలనిడిమాండ్ చేశారు. నిందితులపై చర్యలు తీసుకోవ డంలో జాప్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపైనా వారు ఆగ్ర హం వ్యక్తం చేశారు. సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదా లు చేశారు. మరోవైపు పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌ను పలు వురుమహిళలు ముట్టడించారు. బండిసంజయ్ కుమా రు డుభగీరథ్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## పెద్దపల్లి జిల్లాలో దళిత యువకుని దారుణ హత్య



**మంథని రూరల్, మే 10 :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సింగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జూల వంశీ అనే దళిత యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. ఆదివారం ఉదయం మంథని మండలం గాడిదల గండి సమీపంలో కుళ్లిన స్థితిలో ఆయన మృతదేహం లభ్యమైంది. ఏప్రిల్ 30వ తేదీ నుండి వంశీ కనబడ కుండా పోవడంతో మూడు, నాలుగు రోజుల తర్వా త అతని కుటుంబ సభ్యులు గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. మృతుని కాల్ డేటా ఆధారంగా హైదరాబాద్ కు సంబంధించిన ఒక యువతి ని కలవడానికి వెళ్ళినట్లు గుర్తించిన పోలీసులు ఆ యువతిని అతని భర్తను తీసుకొచ్చి విచారణ చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చినట్లు సమాచారం.

**లవ్ ఎఫైరే హత్యకు కారణమా?**

సింగిరెడ్డిపల్లికి చెందిన వంశీ అదే గ్రామానికి చెందిన ఒక యువతితో ప్రేమ వ్యవహారం నడిపాడు. తర్వాత క్రమంలో ఆమె వేరొకరిని ప్రేమ వివాహం చేసుకోవడంతో ఇద్దరి మధ్య బ్రేకప్ అయి నట్లు తెలిసింది. కాగా, ఇటీవల గ్రామ దేవతల కొలుపు సందర్భంగా తిరిగి గ్రామానికి వచ్చిన యువతితో మళ్లీ అతను చనువుగా వ్యవహరించడం తో ఇద్దరి మధ్య ఫోన్ సంభాషణలు మొదలయ్యా యి. ఇది తెలిసిన ఆ యువతి భర్త చాకచక్యంగా ఆ యువతి తోటే అతన్ని ఏప్రిల్ 30న హైదరాబాద్‌కు పిలిపించి హత్య చేసి అతని శవాన్ని మంథని సమీపంలోని గాడిదల గండిలో వేసినట్లు పోలీసుల ముందు ఒప్పుకోవడంతో వంశీ మృతదేహం కుళ్లిన స్థితిలో లభ్యమైనట్లు సమాచారం. హత్య జరిగి సు మారు పది రోజులు కావడంతో అతని మృతదేహం పూర్తిగా కుళ్లిన స్థితిలో లభ్యమయింది.

# ముఖ్యమంత్రిగా విజయ్ ప్రమాణ స్వీకారం..

### వేడుకలో త్రిష హాజరు హాట్ టాపిక్

**చెన్నై-మే 10 :** తమిళనాడు రాజకీయ చరిత్రలో ఈరోజు కీలక మలుపు తిరగనుంది. తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేత, ప్రముఖ సినీ నటుడు విజయ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించను న్నారు. చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ఉదయం 10 గంటలకు ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరగనుంది. విజయ్ తో పాటు మరో తొమ్మిది మంది మంత్రులు కూడా ఈరోజే ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ వేడుకకు దేశ రాజకీయ, సినీ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరవుతున్నారు. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కూడా కార్య క్రమానికి హాజరుకానుండటం ప్రాధాన్యం సంత రించుకుంది. అలాగే సంప్రదాయం ప్రకారం పదవీ విరమణ చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి స్టాలిన్‌కు కూడా ఆహ్వానం పంపినట్లు సమాచారం. అయితే ఈ కార్యక్రమంలో అందరి దృష్టిని ఆకర్షించిన వ్యక్తి మాత్రం నటి త్రిష. ఇప్పటికే విజయ్-త్రిష సంబం ధంపై సోషల్ మీడియాలో విస్తృత చర్చ జరుగు తున్న నేపథ్యంలో, ఆమె ప్రమాణ స్వీకార వేడుకకు హాజరుకావడం మరింత ఆసక్తి రేపుతోంది. ప్రస్తుతం త్రిష స్టేడియానికి చేరుకున్న ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతు న్నాయి. గత కొంతకాలంగా విజయ్, త్రిష మధ్య సన్నిహిత సంబంధం ఉందంటూ పలు రకాల ప్రచారం జరుగుతోంది. ఇటీవల ఒక ప్రముఖ నిర్మాత కుటుంబ వివాహ వేడుకకు ఇద్దరూ కలిసి హాజరైన ఫోటోలు వైరల్ కావడంతో ఈ రూమర్స్ మరింత పెరిగాయి. అదే సమయంలో విజయ్ వ్యక్తిగత జీవితం కూడా వార్తల్లో నిలిచింది. ఇటీవల విజయ్ భార్య సంగీత విడాకుల కోసం కోర్టును ఆశ్రయించినట్లు ప్రచారం జరిగింది. మరో నటితో విజయ్ సన్నిహితంగా ఉన్నారని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో కోర్టు నోటీసులు జారీ చేసినట్లు వార్తలు వినిపించాయి. ఈ వ్యవహారంలో త్రిష పేరు కూడా తరచూ వినిపి స్తుండటంతో, ఇప్పుడు ఆమె ప్రమాణ స్వీకార వేడు కకు రావడం హాట్ టాపిక్‌గా మారింది. మరోవైపు గతంలో త్రిషకు ఎంగేజ్‌మెంట్ జరిగినప్పటికీ, తర్వాత పెళ్లి రద్దయిన విషయం తెలిసిందే. ఈ నేప థ్యంలో విజయ్-త్రిష వ్యవహారం గురించి సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. అయితే ఈ విషయాలపై ఇద్దరూ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు.

# కాంగ్రెస్ పాలనలో రైతన్నకు కన్నీళ్లే..

- **ధాన్యం కుప్పలపై ప్రాణాలు పోతున్నా పట్టదా..?**
- **మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్**



**బలగం టీవీ,ఇల్లంతకుంట:** రైతన్న అహోరాత్రులు శ్రమించి పండించిన పంటను కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విధిస్తున్న ఆంక్షలు సిగ్గుచేటని, ధాన్యం కుప్పలపై రైతులు ప్రాణాలు విడుస్తున్నా ప్రభుత్వానికి కనికరం కలగడం లేదని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ అన్నారు . ఇల్లంతకుంట మండల కేంద్రంతో పాటు ముస్కాన్ పేట గ్రామాల్లోని వడ్ల, నువ్వుల కొనుగోలు కేంద్రాలను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నరు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన మాట్లాడుతూ మార్చి చివరి వారంలోనే కోతలు ప్రారంభమవుతాయని తెలిసినా, అధికారులు ఉద్దేశపూర్వకంగానే కొనుగోలు ప్రక్రియలో జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం వేయకపోవడం, లారీల రాకలో జాప్యం వంటి కారణాలతో రైతులు గత్యంతరం లేక తక్కువ ధరకే ప్రైవేటు వ్యక్తులకు ధాన్యాన్ని అమ్ముకుని నష్టపోతున్నారని అన్నారు . గతంలో కేసీఆర్ ప్రభుత్వం కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా ప్రతి గింజను కొనుగోలు చేసిందని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దళారుల చేతుల్లోకి నెట్టేస్తోందని అన్నారు. ముఖ్యంగా సన్న వడ్లకు బోనస్ ఇస్తామని నమ్మించి, ఇప్పుడు యాసంగి పంటకు బోనస్ లేదని మొండిచేయి చూపడం రైతులను దగా చేయడమేనని అన్నారు . ఒకవైపు తరుగు పేరుతో, మరోవైపు బీ-గ్రేడ్ రకమంటూ ఎకరాకు సుమారు 700 రూపాయల వరకు రైతులు నష్టపోతున్నారని అన్నారు . ఈ ప్రభుత్వంలో పంట అమ్ముకోవాలంటే తేమ చూడటానికి, సంచుల కోసం, లారీల కోసం వారాల తరబడి వేచి చూడాల్సి వస్తోందని, రైతులు పిట్టల్లా రాలుతున్నా పాలకులకు పట్టడం లేదని అన్నారు. తక్షణమే యూరియాపై ఉన్న ఆంక్షలను ఎత్తివేసి, రైతులకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. వడ్లతో పాటు సన్‌ఫ్లవర్, జొన్నలు, మక్కలు, శనగలను యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసి మద్దతు ధర కల్పించాలని కోరారు. ప్రభుత్వం తన నిర్లక్ష్య వైఖరిని వీడకపోతే, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామగ్రామాన కొనుగోలు కేంద్రాల వద్ద పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జెడ్పి మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, సెస్ డైరెక్టర్ మల్లుగారు రవీందర్ రెడ్డి, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ గౌడుగు తిరుపతి,ఇల్లంతకుంట మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి,అనంతారం గ్రామ మాజి సర్పంచ్ బొల్లం వెంకటేశం, చెరుకుపల్లి రాజిరెడ్డి, ఉడుతల వెంకటేశం, కముటం రాములు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బి ఆర్ ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# విజయ్ తొలి కేబినెట్‌లో.. 9 మంది మంత్రులు వీరే






**చెన్నై:** దశాబ్దాల ద్రవిడ పార్టీల ఆధిపత్యం తర్వాత తమిళనాడు రాజకీయాల్లో ఒక కొత్త అధ్యాయం ప్రారంభ మైంది. నటన నుంచి రాజకీయాల్లోకి వచ్చిన విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కజగం (టీవీకే) కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఆదివారం ఉదయం చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సమక్షంలో విజయ్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు మరో 9 మంది టీవీకే ఎమ్మెల్యేలు కూడా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

1. ఎన్. ఆనంద్: విజయ్ పార్టీని ప్రారంభించక ముందే ఆయన అభిమాన సంఘాల సమాఖ్యకు అధ్యక్షుడిగా వ్యవహరించారు. టీవీకే ఏర్పాటులో కీలకమైన నిర్వహణ, నైపుణ్యాన్ని అందించారు. ఆ పార్టీకి మొట్టమొదటి ప్రధాన కార్యదర్శిగా ఆనంద్ బాధ్యతలు స్వీకరించారు. ఆ పార్టీ ప్రముఖ అధికార ప్రతినిధుల్లో ఆయన కూడా ఒకరు.

   2026 అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నైలోని త్యాగరాయనగర్ నియోజకవర్గం నుంచి ఆనంద్ పోటీ చేశారు. చారిత్రకంగా డీఎంకే, అన్నాడీఎంకే ఆధిపత్యం వహించే ఈ స్థానంలో 51,632 ఓట్లు సాధించారు. డీఎంకే అభ్యర్థిరాజాఅన్బళగన్‌ను ఆయన ఓడించారు.

2. ఆధవ్ అర్జున: 6 అడుగుల 7 అంగుళాల ఎత్తుతో ఆకట్టుకునే మాజీ జాతీయ స్థాయి బాస్కెట్‌బాల్ క్రీడాకారుడు ఆధవ్ అర్జున. తమిళనాడుకు చెందిన రాజకీయ వ్యూహకర్త, దాత, క్రీడా నిర్వాహకుడు. గత ఎన్నికల్లో డీఎంకే చీఫ్ ఎంకే స్టాలిన్‌తో ఆయన పనిచేశారు. డీఎంకే విజయంలో కీలక పాత్ర పోషించారు.

   2026 ఎన్నికల్లో చెన్నైలోని విల్లివాక్కం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీవీకే అభ్యర్థిగా ఆధవ్ అర్జున పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ పార్టీలో ఎన్నికల ప్రచార నిర్వహణకు సంబంధించిన ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తద్వారా పార్టీ అధ్యక్షుడు విజయ్, ప్రధాన కార్యదర్శి ఎన్ ఆనంద్ తర్వాత టీవీకేలో అత్యున్నత స్థాయి పదవిలో ఉన్న నాయకుడిగా ఆయన నిలి చారు. బాస్కెట్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా కూడా ఆయన వ్యవహరిస్తున్నారు.

3. ఎస్ కీర్తన: విజయ్ కేబినెట్‌లో ఏకైక మహిళా మంత్రి. తమిళనాడులోని బాణసంచా పరిశ్రమకు కేంద్రమైన శివకాశి నియోజకవర్గం నుంచి టీవీకే అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. 29 ఏళ్ల కీర్తన, విజయ్ మంత్రివర్గంలో అతి పిన్న వయస్కురాలు. హిందీలో అనర్గళంగా మాట్లాడే ఆమె, క్షేత్రస్థాయి రాజకీయ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొన్నారు. పార్టీ ఎన్నికల వ్యూహంలో కీలక పాత్ర పోషించారు. రాజకీయ సలహాదారుగా కూడా పనిచేశారు. శివకాశిలోని బాణసంచా పరిశ్రమల కార్మికులకు క్రమం తప్పని ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు, మహిళలకు సమాన వేతనం కల్పిస్తామని కీర్తన హామీ ఇచ్చారు.

4. డాక్టర్ కేజీ అరుణ్‌రాజ్: తమిళనాడుకు చెందిన వైద్యుడు, మాజీ ఇండియన్ రెవెన్యూ సర్వీస్ అధికారి. టీవీకే పార్టీకి విధాన, ప్రచార వ్యవహారాల ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో నామక్కల్ జిల్లాలోని తిరుచెంగోడు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.

5. డాక్టర్ టీకే ప్రభు: ఆయన దంత వైద్యుడు. టీవీకేలో కీలక నేత. కారైకుడి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. విజయ్ తొలి కేబినెట్‌లో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

6. కేఏ సెంగోట్టయ్యన్: అన్నాడీఎంకేలో అత్యంత సీనియర్ నేత. ఐదు దశాబ్దాల అనుబంధం తర్వాత గత సంవత్సరం ఆ పార్టీ నుంచి బహిష్కరణకు గురయ్యారు. విజయ్ పార్టీలో చేరి తమిళనాడులో రాజకీయ ప్రకంపనలు సృష్టించారు.

7. పి వెంకటరమణన్: న్యాయవాది అయిన ఆయన చెన్నైలోని కీలకమైన మైలాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీవీకే ఎమ్మెల్యేగా గెలుపొందారు. టీవీకే కోశాధికారిగా ఆయన వ్యవహరిస్తున్నారు. క్రియాశీల రాజకీయాలకు కొత్త అయినప్పటికీ, 2000 నుంచి విజయ్‌కు మేనేజర్‌గా పనిచేస్తున్నారు. ఆయనకు చాలాకాలంగా సన్నిహితుడిగా ఉన్నారు.

8. నిర్మల్ కుమార్: టీవీకే ఐటీ, సోషల్ మీడియా శాఖ డిప్యూటీ జనరల్ సెక్రటరీగా ఆయన ఉన్నారు. మదురైలోని తిరుప్పరన్‌కుండ్రం నియోజకవర్గం నుంచి ఎన్నికల్లో పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు.

9. రాజమోహన్ అరుణ్మొగం: నటుడు, స్టాండ్-అప్ కమెడియన్, ప్రేరణాత్మక వక్తగా బహుముఖ పాత్రలు పోషించారు. చెన్నైలోని ఎగ్మోర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి టీవీకే ఎమ్మెల్యేగా విజయం సాధించారు. విజయ్ తొలి కేబినెట్‌లో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

## (మొదటిపేజీ తరువాయి)

## ఆర్థిక సంక్షోభంలో దేశం!..

తగ్గించాలని సూచించారు. వంట నూనెల వినియోగాన్ని తగ్గించాలని, నిత్యావసర సరుకుల జాబితాలో విదేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువులను తొలగించాలని పిలుపునిచ్చారు. విదేశీ పర్యటనలు, విదేశాల్లో పెండ్లిళ్లను తగ్గించుకోవాలని చెప్పారు. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువుల వినియోగం పూర్తిగా తగ్గించాలని, లేదంటే దేశంలో ఆర్థిక సంక్షోభం తప్పదని హెచ్చరికలు జారీ చేశారు.

## సంజయ్‌ను బర్తరఫ్ చేయాలి

ఘోరంగా విఫలమయ్యాయని బీఆర్‌ఎస్వీ మహిళా నాయకురాలు మనీష విమర్శించారు. డీజీపీ కార్యాలయం గేట్ల వద్ద కూర్చొని నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్వీ నాయకులను పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ ఆందోళనలో బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడాల సతీశ్, తుంగబాలు, స్వామియాదవ్, వెంకట్‌గౌడ్, రాజేశ్‌నాయక్, జంగయ్య, మిథున్, శ్రీకాంత్, అవినాశ్, నితీశ్, రాహుల్, విశాల్, క్రాంతి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## రేపు బీఆర్‌ఎస్ కీలక సమావేశం..

అంశాలపై సూచనలు, సలహాలు ఇవ్వనున్నట్టు సమాచారం. అదేవిధంగా పరిషత్, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కార్పొరేషన్ల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కూడా ముఖ్యనేతలకు దిశానిర్దేశం చేసే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు తెలిపాయి.

## చంద్రబాబు, పవన్‌తో భేటీ

అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం అనంతరం ప్రధాని మోదీ నేరుగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నివాసానికి వెళ్లారు. ఇటీవల సర్జరీ చేయించుకున్న ఆయనను పరామర్శించారు. అక్కడి నుంచి ఏపీ సీఎం చంద్రబాబు ఇంటికి వెళ్లారు. బాబుతో దాదాపు గంటకుపైగా భేటీ అయ్యారు. భేటీ తర్వాత తన పర్యటన విశేషాలను మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. చంద్రబాబు ఇంటికి వెళ్లి ఆయన కుటుంబసభ్యులను కలిసినట్లు తెలిపారు. చంద్రబాబు, పవన్‌తో ఉన్న ఫొటోలను షేర్ చేశారు. అనంతరం పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన బహిరంగ సభకు మోదీ హాజరయ్యారు. ప్రసంగం ముగిసిన అనంతరం నేరుగా బేగంపేటలోని ఎయిర్‌పోర్టుకు చేరుకుని అక్కడి నుంచి గుజరాత్‌కు ప్రయాణమయ్యారు. ప్రధాని మోదీకి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆహ్వానం, వీడ్కోలు పలికారు.

## నాతో కలవండి..

పోయిన నేపథ్యంలో దీన్ని ఏదో రాజకీయ ఎత్తుగడ అనుకోలేం. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ మధ్య ఎప్పటినుంచో చాపకింద నీరులా సాగుతున్న బంధం యాదృచ్ఛికంగా గుండెలు తన్నుకొని బయటకు వచ్చింది. దీంతోపాటు సాయంత్రం జరిగిన బహిరంగ సభలో కూడా రేవంత్ సర్కార్‌ను మోదీ పల్లెత్తు మాట కూడా అనలేదు. రాజీవ్‌గాంధీ. .మన్మోహన్‌సింగ్ ఉంటే ఇంత బహిరంగంగా, ఇంత దిగజారుడు ఆఫర్ ఇచ్చేవారా? ఇదే బీజేపీకి చెందిన వాజపేయి ప్రధానిగా చేశారు. ఆయన నోట ఇలాంటి మాటలు కలలోనైనా ఊహించగలమా? వాళ్లే కాదు.. ఇదే పదవిలో చరణ్‌సింగ్, చంద్రశేఖర్, వీపీ సింగ్, దేవేగౌడ వంటి స్వల్పకాల ప్రధానులు కూడా పనిచేశారు. వాళ్లెవరైనా ఎంత ఒత్తిళ్లు ఎదురైనా తమ పదవికి ఉన్న ప్రతిష్ట, విలువలు మరిచి ఇలాంటి బహిరంగ రాజకీయ వ్యభిచారానికి దిగిన సందర్భాలున్నాయా? ఇప్పటికే భారత ప్రజాస్వామిక వ్యవస్థలను చెరబట్టి కాషాయమయం చేసి, వాటిని తోలుబొమ్మలుగా మార్చుకున్న బీజేపీ సర్కార్, ఇపుడు ప్రజాస్వామిక సంప్రదాయాలు, నైతిక విలువలను కూడా విధ్వంసం చేసే కార్యక్రమం చేపట్టిన వైనానికి ఇది అద్దం పడుతున్నది. ప్రధాని మోదీ, సీఎం రేవంత్‌రెడ్డి మధ్య ఉన్న బడే భాయ్.. చోటే భాయ్ బంధం మరోసారి బయటపడింది. ప్రభుత్వ కార్యక్రమం ముసుగులో వాళ్లు రాజకీయం నెరిపారు. తెలంగాణలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆదివారం హెచ్‌ఐసీసీలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ, రేవంత్‌రెడ్డి ఒకరిని ఒకరు పొగడ్తలతో ముంచెత్తుకున్నారు. నమో అంటూ రేవంత్‌రెడ్డి పొగిడితే... ప్రధాని మోదీ 'నాతో కలిసి పని చేయండి' అంటూ ఓపెన్ ఆఫర్ ఇచ్చారు. ఒక విధంగా బీజేపీలోకి ఆహ్వానించినట్టే కనిపించింది. ఓవైపు కాంగ్రెస్ అధిష్ఠానం కేంద్ర ప్రభుత్వ వికసిత్ భారత్ నినాదాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తుంటే ఇక్కడ కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ పథకాన్ని ప్రశంసల్లో ముంచెత్తారు. తద్వారా తాను బీజేపీ లైన్‌లోనే ఉన్నానని సీఎం రేవంత్‌రెడ్డి పరోక్షంగా సంకేతాలిచ్చారు. ఈ ప్రశంసల పర్వంతో హెచ్‌ఐసీసీ వేదికగా ఇద్దరి మధ్య రహస్య బంధం బట్టబయలైంది. తొలుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ముందు భారతదేశం, తర్వాత ప్రజలు, ఆ తర్వాతే పార్టీ అని వెల్లడించారు. 'ప్రధాన మంత్రి మోదీ వికసిత్ భారత్ 2047ను ప్రకటించినప్పుడు మేము భాగస్వాములయ్యాం. రాబోయే పదేండ్లలో మీ సహకారంతో మా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలకుంటున్నాం. మీరు సహకారం అందిస్తారని విశ్వసిస్తున్నాం. నా రాష్ట్రం, నా ప్రజల కోసం సానుకూల నిర్ణయాల విషయంలో నేను మిమ్మల్ని, కేంద్ర మంత్రులను అనేకసార్లు కలిశాను. దేశం విషయంలో మేం మీతో కలిసి ఉన్నాం. మీరు వికసిత్ భారత్ 2047పైన మాట్లాడి భారత దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే అంశంపై మాట్లాడినప్పుడు, మేం మా రాష్ట్ర కోణంలో తెలంగాణ రైజింగ్ 2047ను దానికి అనుసంధానం చేశాం' అని తెలిపారు. 'రేవంత్ జీ మేరే సే హీ జోడో' అంటూ ప్రధాని మోదీ అన్నారు. 'మీరు కోరుకుంటున్న చోటుకు చేరుకోలేరు. అందువల్ల నాతో కలువండి' అని రేవంత్‌ను ఉద్దేశించి అనడం సభికులను విస్మయానికి గురిచేసింది. తెలంగాణ అంతటా మెరుగైన మౌలిక సదుపాయాలు, నిరంతరాయ కనెక్టివిటీ దిశగా తీసుకుపోతున్నామని, దేశ ఆధునిక మౌలిక సదుపాయాలను నిర్మిస్తున్నామని చెప్పుకొన్నారు. 'రేవంత్‌రెడ్డి రాజకీయాలు మాట్లాడనన్నారు. నేను కూడా రాజకీయాలు మాట్లాడను. గుజరాత్‌కు చేసిన కేటాయింపుల కంటే రెట్టింపు తెలంగాణకు ఇవ్వాలని రేవంత్‌రెడ్డి కోరారు. గుజరాత్‌కు ఇచ్చిన నిధులను ఇస్తే తెలంగాణకు ఇప్పుడిస్తున్న నిధుల్లో సగం కూడా రావు. గుజరాత్‌కు నాడు ప్రధానిగా మన్మోహన్‌సింగ్ సహకరించినట్టే ఇప్పుడు తెలంగాణకు సహకరించాలంటున్నారు. అందుకు రేవంత్ మాతో జతకట్టి నడువండి. మీరు ఎకడికి చేరాలనుకుంటున్నారో అకడికి చేరుకుంటారు' అంటూ ప్రధాని నర్మగర్భంగా పేర్కొన్నారు.

### కాంగ్రెస్, బీజేపీ చీకటి ఒప్పందం

నిందితుడిపై చర్యలు తీసుకోవడానికి వెనుకాడుతున్న తీరు రెండు పార్టీల కుమ్మక్కు రాజకీయాలకు నిదర్శనం కాదా? అని నిలదీశారు.

## బండి సంజయ్ కొడుకు భగీరథ్‌పై బాల్క సుమన్ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్-మే 10 :
కేంద్ర మంత్రి బండి సంజయ్ కొడుకు భగీరథ్‌పై పోక్సోకేసు నమోదు చేయలేదని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తెలిపారు. బాధిత మై నర్ బాలిక కుటుంబానికి న్యా యం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కేసుపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఎందుకు స్పం దించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. మంచిర్యాల జిల్లా క్యాత నపల్లి ము న్సిపల్ ఛైర్మన్ ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుల విషయంలో రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఇవాళ బాల్క సుమన్ హాజరయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాం గ్రెస్ పాల నపై విమర్శలు గుప్పించారు. చెన్నూరు నియో జక వర్గంలో వద్దుకొనే పరిస్థితి లేదని బాల్క సు మన్ అన్నారు. మంత్రి వివేక్‌కు కలెక్టర్ గుమాస్తా లాగా పని చేస్తున్నారని విమర్శించారు. మంత్రి వివేక్ రైతులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అకా ల వర్షాల కారణంగా ప్రమాదవశాత్తూ లక్సెట్టిపేటలో నలు గురు రైతులు చనిపోతే ఎందుకు పరామర్శించలేదని మండిపడ్డారు.

# పోక్సో నుంచి తప్పించే కుట్ర

- మైనర్‌కు, ఆమె కుటుంబానికీ రక్షణ కల్పించాలి
- బీఆర్‌ఎస్ నాయకుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్



హైదరాబాద్, మే 10 : కేంద్ర మంత్రి బండి సంజయ్ కొడుకు సాయి భగీరథ్‌ను పోక్సో కేసు నుంచి తప్పించే కుట్రలు జరుగుతున్నాయని బీఆర్‌ఎస్ నేత ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ సంచలన విషయాలు వెల్లడించారు. బాలికపై లైంగికదాడి జరిగిందని బాధితురాలి తల్లి పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా బండి సంజయ్, సీఎం రేవంత్‌రెడ్డి ఒత్తిడితో పోలీసు అధికారులు ఎఫ్‌ఐఆర్ చేయడంలో నిర్లక్ష్యం వహించారని చెప్పారు. ఆదివారం బాధితురాలి తల్లితో మాట్లాడిన ఆర్‌ఎస్పీ, అనంతరం వీడియో విడుదల చేశారు. కేసుకు సం బంధించి కీలక విషయాలు వెల్లడించారు. తనను లైంగిక వేధించాడని స్వయంగా బాలికవచ్చిపోలీసుల ముందు చెప్పిందని తెలిపా రు. బాధితురాలి తల్లితో ఆదివారం మధ్యా హ్నం 12గంటలకు మాట్లాడానని, బిడ్డకు న్యాయం జరుగాలని ఆ తల్లి పడే వేదన చూ స్తుంటే బాధ కలుగుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. 'మే 8న సాయంత్రం 6.30 నుంచి 7 గంటల సమయంలో ఆమె పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లింది. అకడ కంప్లయింట్ అక్నాలెడ్జ్‌మెంట్ ఇవ్వడానికి ఐదు గంటల స మయం పట్టింది. కంప్లయింట్‌లో ఉన్న కంటెంట్ మార్చాలని పోలీసులు ఒత్తిడి చేశా రు. ఇందులో పెద్దపెద్ద వాళ్లు ఉన్నారని బెదిరించారు. పెద్దపెద్ద వాళ్ల పేర్లు రాయొద్దని వా ర్నింగ్ ఇచ్చారు. చివరికి ఆ తల్లి 'నా బిడ్డ, నేను కలిసి మోదీ సభలో ఆత్మహత్య చేసుకుంటాం' అని భయపెడితే తప్ప కంప్లయింట్‌కు అక్నాలెడ్జ్‌మెంట్ ఇవ్వలేదు. అప్పటికీ ఎఫ్‌ఐఆర్ డీటెయిల్స్ వారికి ఇవ్వలేదు. ఎఫ్‌ఐఆర్ కాపీ వచ్చిందో? రాలేదో? బాధితులకు తెలియదు. నే ను ఆ తల్లితో మాట్లాడిన తర్వాతే ఎఫ్‌ఐఆర్ డీ టెయిల్స్ తెలిశాయి' అని వివరించారు. ఇది హోం మంత్రిగా ఉన్న రేవంత్ పాలనలో నా లుగు పాదాలపై నడుస్తున్న ధర్మమని మండిపడ్డారు. 2018లో ఎంజే అక్బర్ అనే మంత్రి పై ఆరోపణలు వస్తే మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేశారని, మరి ఇప్పుడు బండి సంజయ్‌ని ఎందుకు తప్పించలేదని మోదీని ప్రశ్నించారు. 'బండి సంజయ్ కొడుకు, అతడి స్నేహితులు సోషల్ మీడియాలో బెట్స్ పెట్టుకొని ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్‌లతో అందమైన అ మ్మాయిలను ఎలా పడేయాలి? వాళ్ల ఫొటోలు ఎలా రికార్డు చేయాలి అనేది మాట్లాడుకుంటారని బాలిక తల్లి చెప్పింది. ఇలాంటి వాళ్లతో అమ్మాయిలకు రక్షణ ఉంటుందా?' అని ఆరెస్పీ ఆందోళన వ్యక్తంచేశారు. 'బెంగాల్‌లో అధికారంలోకి వచ్చాం.. తర్వాత తెలంగాణ అంటున్న సంజయ్ మాటలు వింటుంటే భయం వేస్తున్నది. దీనిని మహిళా మోర్చా ప్రతినిధులు ఎలా చూస్తరు' అని ప్రశ్నించారు.

## ఏ గ్రామానికి పోయినా రైతులకు కన్నీళ్లే మిగిలాయి

### హరీశ్ రావు



మెదక్/చేగుంట:
కొనుగోలు కేంద్రాల్లో రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నా.. రేవంత్ రెడ్డికి కనీస కనికరం లేదు. కాంగ్రెస్ వాళ్లే కలెక్టరేట్ల ముందు ధర్నాలు చేస్తున్నారంటే పరిస్థితి ఎంత దిగజారిందో అర్థం చేసుకోవ చ్చునని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. చేగుంట మండలం కర్ణాల్పల్లి కొనుగోలు కేంద్రాన్ని సందర్శి ంచారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..రేవంత్ రెడ్డి ప్రభుత్వం వడ్ల కొనుగోలు విషయంలో దారుణంగా ఫెయిల్ అయ్యింది. రాష్ట్రంలో రైతుల పరిస్థితి చాలా దయనీయంగా మారిందన్నారు. కర్ణా ల్పల్లిలోకొనుగోలు కేంద్రం ప్రారంభించి25రోజులైంది. ఇప్పటివరకు కేవలం రెండే లారీలు వచ్చాయి. పది రోజులకు ఒక లారీ వస్తే ఈ వడ్లన్నీ ఎప్పుడు కొనాలి.? అని రైతులు ఆందోళన చెందు తున్నారు. వర్షాలకు వడ్లు తడిసి, మళ్లీ ఆరబెట్టినా కొనలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా ఏ గ్రామానికి పోయినా రైతులు కల్లాల్లో కన్నీళ్లు పెట్టుకుం టున్నారు. రేవంత్‌రెడ్డి..ఇంతవరకు వడ్ల కొను గోళ్లపై ఒక్కరోజైనాకలెక్టర్లకాన్ఫరెన్స్ పెట్టారా? మీ మంత్రులతో ఒక్క మీటింగ్ అయినా చేశారా.. ?మీకు ఢిల్లీకి పోవడం, హైదరాబాద్‌కు రావడం తప్ప వేరే పనే లేదా? ఢిల్లీకి వెళ్లి కప్పం కట్టడం తప్ప.. రాష్ట్రంలో70లక్షల మంది రైతుల కష్టాలు ముఖ్యమంత్రికి,మంత్రులకు పట్టవా..? అని ప్రశ్నించారు. మెదక్ జిల్లాలో ఇప్పటివరకు ఏ ఒక్క మంత్రి అయినా వడ్ల కొనుగోళ్లపై సమీక్ష చేశా రా..?ఈ ప్రభుత్వానికి రైతులంటే లెక్క లేదు, పట్టి ంపు లేదు, చిన్నచూపు ఉన్నందు వల్లే ఈ దుస్థితి దాపురిం చింది. ఏసీ రూముల్లో కూర్చుని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నారు. ఆయన ఒక సారి పోలీసులను పక్కనపెట్టి రాష్ట్రంలో కొనుగోలు కేంద్రాలు తిరిగితే రైతుల కన్నీళ్లు, కష్టాలు ఏంటో అర్థమవుతా యి.అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ఆ పార్టీ సర్పంచులే ఇవాళ వడ్లు కొనాలని కలెక్టరేట్ల ముందు ధర్నాలు చేస్తున్నారు. అంటే మీప్రభుత్వ పరిస్థితి ఎంత దయనీయంగా, దారుణంగా తయారైందో అర్థం చేసుకోవాలి.

### ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా వేయలేదు..

ప్రతిపక్ష నాయకులు సోషల్ మీడియాలో ట్వీట్లు చేస్తే కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్న ముఖ్యమంత్రికి.. రైతుల బాధల గురించి ఇంటెలిజెన్స్, పోలీసులు నివేదికలు ఇవ్వడం లేదా..? మక్కలు, శనగలు, సన్ ఫ్లవర్ అమ్మిన రైతులకు ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా వేయలేదని హరీశ్ రావు అన్నారు. జొన్నల కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభమే కాలేదు. 35 రోజుల నుంచి సన్ ఫ్లవర్ కొనుగోళ్లు ఆగిపోయాయి. కుప్పల కింద ఆ పంటకు చెదలు పడుతున్నా ప్రభుత్వానికి కనికరం లేదు. సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లో జరిగిన అవినీతి వల్లే నేడు అది దివాలా తీసింది. ఆ సంస్థ చీూా కావడంతో బ్యాంకులు అప్పులివ్వడం లేదు. దాంతో దొడ్డిదారిన కోఆపరేటివ్ బ్యాంకు నుంచి మార్క్ ఫెడ్ కు, అక్కడి నుంచి సివిల్ సప్లైస్ కు డబ్బులు మళ్లించారు. మీ అవినీతి, తప్పులకు రైతులను బలిచేస్తున్నారు. రేషన్ షాపుల్లో ఏళ్ల తరబడి నిల్వ ఉన్న సుమారు రూ. 500 కోట్ల విలువైన దొడ్డు బియ్యం పురుగులు పట్టి ముక్కిపోయాయి. వాటిని అమ్మి రికవరీ చేయాలన్న కనీస సోయి, బాధ్యత కూడా ఈ ప్రభుత్వానికి లేదన్నారు. ముఖ్యంగా చేగుంట మండలంలోని 10 గ్రామాల్లో వడగండ్ల వాన వల్ల పంటలకు తీవ్ర నష్టం జరిగింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక వరుసగా మూడు యాసంగి సీజన్లలో రైతులు నష్టపోతూనే ఉన్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే మేల్కొని లారీలు పంపించి, కాంటాలు పెట్టి వడ్లు కొనాలి. లేదంటే రైతుల పక్షాన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులం అంతా కలెక్టరేట్లను ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. హరీశ్ రావుతోపాటు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

## అభివృద్ధిపై అందరం దృష్టి పెట్టాలి

### సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్-మే 10
తెలంగాణను నెంబరు వన్ చేయడమే తమ లక్ష్యమని.. తెలంగాణ అభివృద్ధికి మోడీ సహకారం కావాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పీఎం మోడీ హైదరాబాద్ ఆదివారం హెచ్ఐసీసీలో ఏర్పాటు చేసిన సభలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంవోత్సవాలు చేశారు ప్రధాని మోడీ. ఈ సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాజకీయాలు పక్కనపెట్టి అభివృద్ధిపై అందరం దృష్టి పెట్టాలని సీఎం రేవంత్ అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యం నెరవేరాలంటే తెలంగాణ కూడా అభివృద్ధి చెందాలని అన్నారు. ప్రధాని మోడీపై తెలంగాణ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని అన్నారు. 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీ చేయడమే తన లక్ష్యమని అన్నారు. తెలంగాణ విజ్ఞప్తులను మోడీ వెంటనే పరిష్కరించాలని కోరారు.

## ఎక్స్ బయోను అప్‌డేట్ చేసిన మమత

### మాజీ సిఎంగా పేరు మర్చుకున్న దీదీ



కోల్‌కతా,మే10 : పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన మమతా బెనర్జీ.. ఎట్టకేలకు తన పరాజయాన్ని అంగీకరించారు. రాష్ట్రంలో భాజపా సర్కారు కొలువుదీరిన నేపథ్యంలో.. ఆమె తన ఎక్స్ బయోను అప్‌డేట్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన మమత ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ సీఎం పదవికి రాజీనామా చేసేందుకు నిరాకరించారు. ఆ తర్వాత మే 7వ తేదీతో అసెంబ్లీ గడువు పూర్తైన నేపథ్యంలో గవర్నర్ ఆర్.ఎన్.రవి దానిని రద్దు చేస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. నేడు రాష్ట్ర సీఎంగా భాజపా (నేత సువేందు అధికారి ప్రమాణం చేశారు. దీంతో దీదీ తన ఎక్స్ బయోను అప్‌డేట్ చేశారు. 'అఖిల భారత తృణమూల్ కాంగ్రెస్ వ్యవస్థాపక ఛైర్‌పర్సన్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి (15, 16, 17వ విధానసభ)' అని మార్చుకున్నారు. అంతకుముందు 'పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి' అని మాత్రమే ఉండేది.

## క్లాస్‌లో డెమో ఇస్తూ కుప్పకూలిన టీచర్

### గెండెపోటుతో మృతి చెందినట్లు గుర్తింపు

ఖమ్మం,మే10: జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. క్లాస్ రూమ్ లో డెమో ఇస్తూ గుండెపోటుతో కుప్పకూలాడు ఓ ఉపాధ్యాయుడు. శనివారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. ఖమ్మం జిల్లా మధిరలో చోటు చేసుకుంది ఈ విషాద ఘటన. జిల్లాలోని మధిర పట్టణం రెండోవార్డు ఎంఎ÷-లాయిస్ కాలనీకి చెందిన ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు గారపాటి జయరాజ్ ఖమ్మంలోని మమతా రోడ్ లో ఉన్న శ్రీ చైతన్య ఒలంపియాడ్ స్కూల్ లో వర్క్ షాప్ కి హాజరయ్యాడు. వర్క్ షాప్ లో భాగంగా క్లాస్ రూమ్ లో డెమో ఇస్తుండగా గుండెపోటుతో కుప్పకూలాడు జయరాజ్. డెమో ఇస్తున్న జయరాజ్ ఒక్కసారిగా కుప్పకూలడంతో అతనిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు సహా ఉపాధ్యాయులు. అయితే.. అప్పటికే జయరాజ్ మరణించినట్లు తెలిపారు డాక్టర్లు. జయరాజ్ డెమో ఇస్తూ కుప్పకూలిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. జయరాజ్ మరణంతో అతని కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. అప్పటిదాకా హుషారుగా పాఠం చెబుతున్న జయరాజ్ ఒక్కసారిగా కుప్పకూలడం జీర్ణించుకోలేక పోతున్నామని అంటున్నారు తోటి ఉపాధ్యాయులు. ఈ ఘటనతో మధిర పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## నిజామాబాద్ జిల్లాలో రోడ్డు ప్రమాదం

నిజామాబాద్,మే10: నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలో త్రుటిలో పెద్ద ప్రమాదం తప్పింది. ఓ ఇసుక లారీ.. ఆర్టీసీ బస్సును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న సుమారు 15 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అదృష్టవశాత్తూ ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు ఘటనపై విచారణ చేస్తున్నారు.

## జాతీయ రహదారిపై మినీ ట్రక్కు బోల్తా.. ఒకరి మృతి..




నెల్లూరు,మే9 : నెల్లూరు జిల్లాలో శనివారం రోడ్డు ప్రమాదం సంభవించింది. మర్రిపాడు మండలం చుంచులూరు సమీపంలోని 565వ నంబర్ జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న మినీ ట్రక్కు. ప్రమాదవశాత్తు బోల్తా పడింది. ఈ దుర్ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో పదిమంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టి, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## నరేంద్ర మోడీ బహిరంగ సభకు బయలుదేరిన బిజెపి నాయకులు



బలగం టీవీ,బోయినపల్లి :
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భాగ్యనగరంలో బహిరంగ సభ ఏర్పాటు చేసిన సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం నుండి సభకు బయలుదేరిన బిజెపి మండల ప్రధానకార్యదర్శి పాలోజు రాజేంద్రప్రసాద్, మండల ఉపాధ్యక్షులు ఇల్లెందుల బాలయ్య, మండల కార్యవర్గ సభ్యులు ఎర్ర బాల్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, జనగాం లక్ష్మణ్, కొనుకటి హరీష్, సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు.

# సంపాదకీయం

## దళపతి నుంచి జననాయకుడిగా విజయ్



చెన్నై:తమిళనాడు రాజకీయాల్లో చారిత్రాత్మక మార్పుకు నాంది పలుకుతూ దళపతి విజయ్ ఇప్పుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. దశాబ్దాలుగా డీఎంకే, అన్నాడీఎంకే పార్టీల మధ్య సాగిన రాజకీయ పోరుకు ప్రత్యామ్నాయంగా టీవీకే పార్టీని నిలబెట్టి విజయ్ సాధించిన విజయం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. సినీ హీరోగా కోట్లాది అభిమానులను సంపాదించుకున్న విజయ్.. ఇప్పుడు ప్రజానాయకుడిగా తన ప్రస్థానాన్ని ప్రారంభిస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఆయన తన నియో జకవర్గంలో రికార్డు స్థాయి మెజారిటీతో విజయం సాధించడమే కాకుండా, తన పార్టీ అభ్యర్థులను కూడా భారీ సంఖ్యలో గెలిపించి రాజకీయ విశ్లేషకులను సైతం ఆశ్చర్యపరిచారు.ముఖ్యంగా యువత, మహిళా ఓటర్లు విజయ్ విజయానికి ప్రధాన బలంగా నిలిచారని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. సామాజిక మాధ్యమాల్లో కూడా విజయ్‌కు విపరీతమైన మద్దతు కనిపించింది. సినీ ఇమేజ్‌ను రాజకీయ శక్తిగా మలచుకోవడంలో విజయ్ సక్సెస్ అయ్యారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక తమిళనాడుతో పాటు తెలుగు రాష్ట్రాల్లో కూడా విజయ్‌కు భారీ అభిమాన వర్గం ఉంది. సాధారణంగా తమిళ హీరోలకు తెలుగులో మంచి మార్కెట్ ఉండటం సహజమే అయినప్పటికీ, విజయ్ విషయంలో ఆ అభిమానానికి ప్రత్యేక స్థానం ఉంది. ఆయన సినిమాలకు ఇక్కడ మంచి ఆదరణ లభించడమే కాకుండా, వ్యక్తిగతంగా కూడా ఎంతోమంది అభిమానులు ఆయనను ఆదరిస్తున్నారు.విజయ్ రాజకీయాల్లోకి రావాలని తెలుగు రాష్ట్రాల్లోని అభిమానులు చాలా కాలంగా కోరుకుంటూ వచ్చారు. ఇప్పుడు ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని అభిమానులు కూడా భారీగా సంబరాలు చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే 2012లో జరిగిన 'తుపాకి' సినిమా కార్యక్రమంలో విజయ్ చేసిన తెలుగు ప్రసంగం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ కార్యక్రమంలో విజయ్ దాదాపు పూర్తిగా తెలుగులో మాట్లాడి అభిమానులను ఆశ్చర్యపరిచారు. "నాకు తెలుగు చాలా ఇష్టం. తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ నాకు ఎంతో ప్రేమ ఇచ్చారు. అందుకే నేను తెలుగులో మాట్లాడాలని ప్రయత్ని స్తున్నాను" అంటూ విజయ్ చెప్పిన మాటలు ఇప్పుడు మరోసారి అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఆ సమయంలో తెలుగు ప్రేక్షకుల పట్ల తనకున్న అభిమానాన్ని ఎంతో వినయంగా వ్యక్తం చేసిన విజ య్.. ఇప్పుడు తమిళ రాజకీయాల్లో కీలక నాయకుడిగా ఎదగడం అభిమానుల్లో గర్వాన్ని నింపుతోంది. ముఖ్యంగా ఆయన తెలుగు పదాలను స్పష్టంగా పలికిన తీరు అప్పట్లోనే సోషల్ మీడియాలో వైరల్ అయింది.ఇక ఇప్పుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సమయంలో ఆ వీడియో మళ్లీ వెలుగులోకి రావడంతో అభిమానులు పెద్ద ఎత్తున షేర్ చేస్తున్నారు. "దళపతి కేవలం తమిళనాడుకే కాదు.. మొత్తం దక్షిణ భారతానికి గర్వకారణం" అంటూ అభిమానులు పోస్టులు పెడుతున్నారు.

# ఎట్టకేలకు తమిళనాడు ఉత్కంఠకు తెర

- ఎట్టకేలకు తమిళనాడు ఉత్కంఠకు తెర
- తమిళనాడు కొత్త సిఎంగా విజయ్
- విజయ్‌ను నియమిస్తూ గవర్నర్ ఉత్తర్వులు
- పది గంటలకు సిఎంగా విజయ్ ప్రమాణం
- మద్దతు లేఖలు సమర్పణ.. గంటన్నరకు పైగా చర్చలు
- గవరనర్ లేఖతో బయటకు వచ్చిన టివికె అధినేత
- 13లోగా మెజార్టీ నిరూపించుకోవాలని గవర్నర్ సూచన
- ప్రభుత్వానికి బయటనుంచి మద్దతుకు చిన్న పార్టీల నిర్ణయం



చెన్నై,మే10 : తమిళనాడు రాజకీయాల్లో అనిశ్చితి వీడింది. సిఎంగా జోసెఫ్ విజయ్ నియమితులయ్యారు. దీంతో ఆయన నేడు ఉదయం పదిగంటలకు తమిళనాడు సిఎంగా ప్రమాణం చేయనున్నారు. నెహ్రూ స్టేడియంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. గత నాలుగు రోజుల ఉత్కంఠకు తెరదించుతూ శనివారం గవర్నర్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ ప్రకటన చేశారు. అంతకుముందు విజయ్ తన అనుచరులతో కసలి గవర్నర్ను కలిసి చర్చించారు. తనకు మద్దతు ఇస్తున్న పార్టీల లేఖలను అందించారు. దీంతో సంతృప్తి చెందిన గవర్నర్ జోసెఫ్ విజయ్‌ను సిఎంగా నియమిస్తూ లేఖలను అందించారు. దాదాపు గంటా నలభై నిముషాలు వీరి భేటీ జరిగింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత కీలక మలుపులు తిరిగిన అత్యధిక స్థానాలు గెలిచిన విజయ్ నేతృత్వంలోని టీవీకేకు కాంగ్రెస్, వామపక్షాలు, వీసీకే, ఐయూఎంఎల్ మద్దతు తెలపడంతో ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ లైన్ క్లియర్ చేశారు. ఈ మేరకు తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్‌ను నియమిస్తూ లోక్‌భవన్ ఓ ప్రకటన విడుదల చేసింది. శనివారం గవర్నర్‌ను కలిసి తమకు మద్దతిచ్చిన పార్టీల లేఖలను అందజేసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని విజయ్ కోరారు. మెజార్టీ మార్క్ (118)కు చేరుకోవడంతో గవర్నర్ సమ్మతించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు చెన్నైలోని నెహ్రూ స్టేడియం వేదికగా టీవీకే చీఫ్ విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మే 13వ తేదీలోగా బల నిరూపణ చేసుకోవాలని సూచించారు. దీంతో ఇక తమిళనాడులో విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వం ఈనెల 10న కొలువు తీరనుంది. గవర్నర్ అపాయిమెంట్ ఇవ్వడంతో శనివారం సాయంత్ర లోక్‌భవన్‌లో ఆయనను విజయ్ కలుసుకున్నారు. టీవీకేకు మద్దతిస్తున్న కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, వీసీకే, ఐయూఎంఎల్ నేతలు కూడా విజయ్ వెంట గవర్నర్‌ను కలిశారు. ఎమ్మెల్యేల మద్దతు లేఖలను విజయ్ గవర్నర్‌కు అందజేశారు. ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించాలని కోరారు. ఇందుకు గవర్నర్ సమ్మతించారు.చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో ప్రమాణస్వీకార కార్యక్రమం ఏర్పాటు చేశారు. విజయ్‌తో పాటు 9 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. తదుపరి మంత్రి వర్గ విస్తరణలో భాగస్వామ్య పార్టీలకు అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది. ఈనెల 4న వెలువడిన ఫలితాల్లో విజయ్ టీవీకే 108 సీట్లతో ఏకైక పెద్దపార్టీగా నిలిచింది. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 118 మంది ఎమ్మెల్యేల సంఖ్యా బలం లేకపోవడంతో ప్రభుత్వం ఏర్పాటుకు సంబంధించిన గవర్నర్ మూడుసార్లు విజయ్‌కు అనుమతి నిరాకరించారు. ఈనెల 10వ తేదీతో గవర్నర్ ఇచ్చిన గడువు ముగియనుండటంతో ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది. రెండు చోట్ల నెగ్గిన విజయ్ ఒకచోట వదులుకోవాల్సి ఉండటంతో టీవీకే బలం 107కు చేరింది. కాంగ్రెస్ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు, వామపక్షాల నుంచి నలుగురు ఎమ్మెల్యేలు మద్దతు ఇవ్వడంతో అది 116కు చేరింది. అయితే మరో ఇద్దరు ఎమ్మెల్యేల మద్దతుపై సస్పెన్స్ కొనసాగుతూ వచ్చింది. ఎట్టకేలకు ఇద్దరు ఎమ్మెల్యేలున్న వీసీకే బేషరుతుగా టీవీకేకు మద్దతు తెలిపింది. దీంతో పూర్తి సంఖ్యాబలం చేకూరిన విజయ్ నాలుగోసారి గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరారు. అయితే అప్పుడు కూడా సస్పెన్స్ కొనసాగింది. కేరళ పర్యటన ఉండటంతో గవర్నర్ అందుబాటులో లేరని చెప్పిన లోక్‌భవనన్ వర్గాలు ఆ తర్వాత కొద్దిసేపటికే గవర్నర్ పర్యటన రద్దయిం దంటూ ఆపాయింట్‌మెంట్ ఖరారు చేసింది. దీంతో నాలుగోసారి గవర్నర్‌ను కలిసిన విజయ్ పూర్తి సంఖ్యాబలాన్ని గవర్నర్ ముందుంచారు. దీంతో ప్రభుత్వం ఏర్పాటుకు లైన్ క్లియర్ అయింది. ప్రభుత్వ ఏర్పాటులో టీవీకేకు మద్దతు ఇస్తున్న వీసీకే.. క్యాబినెట్ బెర్తులు మాత్రం వద్దని చెప్పింది. 'మేం ప్రభుత్వంలో చేరబోం. వెలుపలి నుంచే మద్దతు ఇస్తాం. భవిష్యత్‌లో ప్రభుత్వంలో భాగం అవుతామా లేదా..? అన్నది చెప్పలేం. రాష్ట్రపతి పాలనను నివారించేందుకు, ప్రజల తీర్పును నెరవేరేలా చేసేందుకు ప్రభుత్వ ఏర్పాటులో భాగం అవుతున్నాం' అని వీసీకే చీఫ్ తిరుమావళవన్ మీడియాకు వెల్లడించారు. తాము ఇప్పటికీ డీఎంకే నేతృత్వంలోని కూటమిలోనే ఉన్నామని వీసీకే, ఐయూఎంఎల్ వెల్లడించడం గమనార్హం. ఇప్పటికే వామపక్షాలు కూడా క్యాబినెట్ పదవులు వద్దని చెప్పిన విషయం తెలిసిందే. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో చెన్నై సమీపంలో టీవీకే ఎమ్మెల్యేలు ఉంటున్న రిసార్ట్ బయట భద్రతను భారీగా పెంచారు. ప్రస్తుతం విజయ్‌కు మద్దతు ఇస్తున్న సభ్యుల సంఖ్య 120కి చేరింది.పార్టీల వారీగా సంఖ్యా బలం ఇలా ఉన్నాయి. టీవీకే : 107, కాంగ్రెస్ : 5, సీపీఐ : 2, సీపీఎం : 2, వీసీకే : 2, ఐయూఎంఎల్: 2 ఉన్నాయి.

# కేరళంపై కాంగ్రెస్ మల్లగుల్లాలు

- సిఎం ఎవరనేదానిపై తేల్చుకోలేని పార్టీ
- నేడు స్పష్టత వచ్చే అవకాశం ఉందన్న పార్టీ నేతలు



న్యూఢిల్లీ/ తిరువనంతపురం,మే 10: తమిళనాట ముఖ్యమంత్రి పదవిపై ఏర్పడిన సందిగ్ధత వీడడంతో ఇప్పుడు అందరి దృష్టి పొరుగు రాష్ట్రం కేరళపై పడింది. ఫలితాలు వెలువడి ఐదు రోజులు గడుస్తున్నా.. సీఎం ఎవరనే దానిపై ఇంకా స్పష్టతరాలేదు. సీఎం ఎంపికపై దిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లి కార్జున ఖర్గే అధ్యక్షతన సమావేశం జరిగి నప్పటికీ.. సీఎం పేరును మాత్రం వెల్లడిం చలేదు. దీంతో ఆదివారం దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ విజయఢంకా మోగించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పర్యటించిన ఏఐసీసీ పరిశీలకులు ముకుల్ వాస్నిక్, అజయ్ మాకెన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు శుక్రవారం నివేదిక సమర్పించారు. ఈ క్రమం లోనే శనివారం సాయంత్రం 4 గంటలకు ఖర్గే నివాసంలో కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీకి రాహుల్ గాంధీ, కేపీసీసీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్, సీఎం పదవి రేసులో ఉన్న వీడీ సతీషన్, కేసీ వేణుగోపాల్, రమేశ్ చెన్నితల హాజ రయ్యారు. కీలక సమావేశం ముగిసిన అనంతరం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దీపా దాస్ మున్షీ మీడియాతో మాట్లాడారు. సీఎం అభ్యర్థి ఎవరనే దానిపై ఇంకా చర్చలు కొనసా గుతున్నాయని చెప్పారు. ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని, పార్టీ కార్యకర్తలు, మద్దతుదా రులు సంయమనం పాటించాలని కోరారు. నాయకత్వ ఎంపికపై అధిష్ఠానం సమష్టిగా నిర్ణయం తీసుకుంటుందన్నారు. మరోవైపు సీఎం ఎవరనేది ప్రకటించే ముందు మరోసారి చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# అతిపెద్ద పార్టీ అయినా ప్రతిపక్షంలో ఉన్నాం



- పార్లమెంటులో ప్రమోద్ మహాజన్ ఛతురోక్తులు

న్యూఢిల్లీ,మే10 : భారత రాజకీయాలపై దివంగత భాజపా నేత ప్రమోద్ మహాజన్ గతంలో ఓసారి పార్లమెంటులో చేసిన ప్రసంగం ప్రస్తుతం వైరల్‌గా మారింది. వాజ్‌పేయ్ 13 రోజుల పాలన అనంతరం మెజార్టీ నిరూపిచుకోవడంలో విఫలం కావడంతో విపక్షంలో కూర్చుకున్నారు. 1997 ఏప్రిల్ 11న లోక్‌సభలో విశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా నాటి భాజపా నేత ప్రమోద్ మహాజన్ ప్రసంగిస్తూ సంకీర్ణ రాజకీయాల్లో వైరుధ్యాల గురించి తనదైన శైలిలో వివరించారు. ఈ క్రమంలో గతంలో పార్లమెంటరీ బృందం చైనా పర్యటన విషయాలను ఉదహరించారు. భారత ప్రజా స్వామ్యం ఎలా పనిచేస్తుందనే విషయాన్ని తెలుసుకునేందుకు చైనా ప్రతినిధులు ఆసక్తి చూపించారని.. వారికి ఆ విషయాలను ప్రమోద్ వివరించిన తీరు సభలో హాస్యం పండించింది. నేను ప్రమోద్ మహాజన్. లోక్ సభ సభ్యుడిని. అతిపెద్ద రాజకీయ పార్టీకి చెందిన నేతను. ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నాను. కాంగ్రెస్ ఎంపీ శ్రీబల్లవ్ పాణి గ్రహీని చూపిస్తూ.. ఆయన రెండో అతిపెద్ద పార్టీకి చెందినవారు. ప్రభుత్వం బయట ఉన్నప్పటికీ.. ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నా రు. సీపీఎం నేత ఎంఏ బేబీని పరిచయం చేస్తూ.. ఆయన మూడో అతిపెద్ద పార్టీకి చెందినవారు. కూటమిలో ఉన్నారు కానీ ప్రభుత్వంలో లేరు. చివరగా.. రమాకాంత్ ఖలాప్ (నాడు మహారాష్ట్రవాదీ గోమంతక్ పార్టీ నేత). ఆ పార్టీకి చెందిన ఒకే ఒక సభ్యుడు. కానీ, ప్రభుత్వంలో ఉన్నారు' అని ప్రమోద్ మహాజన్ వివరించడంతో సభలో నవ్వులు విరిశాయి. 1996 లోక్‌సభ ఎన్నికల్లో అతిపెద్ద రాజకీయ పార్టీగా భాజపా అవతరించినప్పటికీ ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజార్టీ రాలేదు. ప్రభుత్వ ఏర్పాటుకు నాటి రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ ఆహ్వానించడంతో వాజ్‌పేయీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అయితే, ప్రాంతీయ పార్టీల మద్దతు లభిస్తుందని ఆయన భావించినప్పటికీ.. వారు తోడుగా నిలవక పోవడంతో ప్రభుత్వం కూలిపోయింది. దీంతో 13 రోజులకే వాజ్‌పేయీ రాజీనామా చేయా ల్సి వచ్చింది. ఆ తర్వాత భాజపా, కాంగ్రెస్ మినహా మిగతా పార్టీలు యునైటెడ్ ఫ్రంట్‌గా ఏర్పాటవగా దేవెగౌడ ప్రధాని అయ్యారు. ఆ సమయంలో కాంగ్రెస్ ఈ ప్రభుత్వానికి వెలుపలి నుంచి మద్దతు ప్రకటించింది.

# పెట్రోల్, డీజిల్ వాడకం తగ్గించండి: ప్రధాని

హైదరాబాద్-మే 10

హైదరాబాద్ పర్యటనలో భాగంగా పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగిస్తూ దేశ ఆర్థిక పరిస్థితి, అంతర్జాతీయ పరిణా మాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా ఇంధన విని యోగం, విదేశీ మారక ద్రవ్యం ఆదా విషయంలో ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించండి అంటూ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు ఆకాశాన్ని తాకుతున్న నేపథ్యంలో, దేశ ఆర్థిక ప్రయోజనాల దృష్ట్యా పెట్రోల్, డీజిల్‌ను పరిమితంగావినియోగించాలని ప్రధాని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సొంత వాహనాల కంటే వీలైనంత వరకు మెట్రో రైళ్లు, బస్సులు వంటి ప్రజారవాణా వ్యవస్థలను ఉపయోగించాలని సూచిం చారు. పర్యావరణ హితమైన, పొదుపైన ఎలక్ట్రిక్ వాహనాల వైపు ప్రజలు మళ్లాలని కోరారు. సాధ్యమైనంత వరకు ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాలన్నారు. ఆఫీసులకు వెళ్లడం తగ్గించి, వీలైనంత వరకు 'వర్క్‌ఫ్రమ్ హోమ్', 'ఆన్‌లైన్ మీటిం గ్‌లు' నిర్వహించుకో వాలని సూచించారు. ఇది ఇంధన ఆదాకు ఎంతగానో తోడ్పడుతుందని ఆయన అభిప్రాయప డ్డారు. దేశంలో విదేశీ మారక ద్రవ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని మోడీ నొక్కి చెప్పారు. ప్రస్తుతం బంగారం ధరలు విప రీతంగా పెరిగాయని, దేశ ఆర్థిక వ్యవస్థను దృష్టిలో ఉం చు కుని కనీసం ఏడాది పా టు ప్రజలు బంగారం కొన డం ఆపివే యాలని కోరారు. గతంలో యుద్ధ సమయాల్లో దేశం కోసం ప్రజలు బంగా రం దానం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అలాగే దేశంలో రాగి కొరత తీవ్రంగా ఉందని, వనరులను పొదుపుగా వాడుకోవాలని సూచిం చారు. క్లిష్ట పరిస్థి తుల్లో మధ్యతరగతి ప్రజలు తమ ఖర్చులను నియం త్రిం చుకోవాలని ప్రధాని కోరారు. ఆడం బరాలు వద్దని, అనవ సం˜మైన దుబారా ఖర్చులు, ఆడంబరాలకు దూరంగా ఉండాలని సూచించారు.





# పోలీస్ వాహనంపై బాంబు దాడి..15మంది మృతి

హైదరాబాద్-మే 10 పాకిస్థాన్ లో పోలీస్ పోస్ట్, వాహనంపై జరిగిన వరుస కారు బాంబు దాడుల్లో సుమారు 15మంది మరణించారని ఉన్నతాధికారులు ఆదివారం తెలిపారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వాయువ్య పాకిస్థాన్ లోని ఒక పోలీస్ పోస్ట్ వద్ద, ఆ తర్వాత సహాయం అందించేందుకు వెళ్తున్న పోలీస్ సిబ్బంది వాహనంపై మెరుపు దాడులు జరిగాయని అన్నారు. ధ్వంసమైన పోలీస్ అవుట్ పోస్ట్ నుండి 12మంది అధికారుల మృతదేహాలను వెలికితీశామని, తీవ్ర గాయాలైన మరో ముగ్గురిని ఆస్పత్రికి తరలించామని పోలీస్ అధికారి సజ్జాద్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు.ఉగ్రవాదులు మొదట పేలుడు పదార్థాలతో నిండిన కారుతో పోలీస్ పోస్ట్ ను ఢీ కొట్టారని, అనంతరం ప్రాంగణంలోకి ప్రవేశించి, అధి కారులపై కాల్పులు చేపట్టారని ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. సహాయం అందించేందుకు పంపిన అధికారులపై కూడా మెరుపు దాడి చేశారని అన్నారు. ఈ దాడిలో ఉగ్రవాదులు డ్రోన్లను వినియోగిం చారని పేర్కొన్నారు. ఇత్తెహాద్-ఉల్ -ముజాహిదీన్ ఉగ్రవాద సంస్థ ఈ దాడికి బాధ్యత వహిస్తున్నట్లు ప్రకటించింది.